# కక్ష్య పూర్వకంగానే సుద్ద వాగు తండా అంగన్వాడి టీచర్ బేబీ పై ఆరోపణలు





**కోడి గుడ్లు ఫాస్ట్ ఫుడ్ సెంటర్ కు అమ్ముతున్నారని**

**పత్రికల్లో వచ్చిన ఆరోపణలు అవాస్తవం**

**లబ్ధిదారులకు సవ్యంగానే చేరుతున్నాయి**

**విచారణ అనంతరం విలేకరుల సమావేశంలో జిల్లా వెల్ఫేర్ అధికారి రాంగోపాల్ రెడ్డి వెల్లడి**

**షణ్ముఖ వెలుగు తిరుమలాయపాలెం ప్రతినిధి ఆగస్టు 31:** సుద్దవాగు తండా గ్రామ పంచాయతీ అంగన్వాడి కేంద్రంపై పలు పత్రికల్లో వచ్చిన వార్తలు అవాస్తవమని ఖమ్మం జిల్లా వెల్ఫేర్ అధికారి రాంగోపాల్ రెడ్డి విచారణ అనంతరం విలేఖరుల సమావేశంలో పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం సుద్ద వాగు తండా అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు పౌష్టిక ఆహారంగా అందించే గుడ్లను పిల్లలకు ఇవ్వకుండా ఆయమ్మ ప్రమేయం లేకుండా ఫాస్ట్ ఫుడ్ సెంటర్ కు అమ్మేస్తున్నారు అని వచ్చిన వార్తలపై జిల్లా సంక్షేమ అధికారి రామ్ గోపాల్ రెడ్డి సీడీ పీఓ సరస్వతి లబ్ధిదారులను విద్యార్థుల తల్లిదండ్రులను విచారణ చేసి రిజిస్టర్ లను తనిఖీ చేశారు. ఏదైనా ఉంటే మాకు తెలియ పరచాలని విచారణ చేసి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. గర్భిణీలకు విద్యార్థులకు సవ్యంగానే ప్రభుత్వం అందించే అన్ని లబ్ధిదారులకు చేరుతున్నట్టు వారు తెలిపారు.కావాలనే కక్ష్య పూరితంగా అబద్ధపు ఆరోపణలు చేస్తూ మానసిక క్షోభకు గురి చేస్తున్నారని అంగన్వాడీ టీచర్ బేబీ అన్నారు.రెండు రోజులలో పత్రికల్లో చేసిన ఆరోపణలకు ఆధారాలు చూపించకుంటే స్థానిక పోలీస్ స్టేషన్ లో పిటీషన్ ఇస్తామని అంగన్వాడీ టీచర్ బేబీ మీడియాకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏసిడిపిఓ ఉదయ శ్రీ కాకర వాయి సెక్టార్ సూపర్వైజర్ లక్ష్మి మాజీ ఉప సర్పంచ్ మల్సూర్ బానోతు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ అసిస్టెంట్ మహ్మద్ యూసుఫ్ పదవి విరమణ సన్మానం







**షణ్ముఖ వెలుగు టేక్మాల్ ప్రతినిధి ఆగస్టు 31:** మెదక్ జిల్లా టేక్మాల్ మండల పరిషత్తు కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ మహమ్మద్ యూసుఫ్ పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రియాజొద్దీన్ తహశీల్దార్ తులసి రాం మాజీ ఎంపీపీ చింత స్వప్న తోపాటు ప్రజాప్రతినిధులు అధికారులు పంచాయతీ కార్యదర్శులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఆయన ప్రజా ప్రతినిధులు అధికారులు చేసిన సేవలను కొనియాడారు. ప్రజలకు చేసిన సేవ నిరంతరం గుర్తుంటుందని పదవి విరమణ సహజమని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ కిషోర్ అల్లాదుర్గ్ ఇన్చార్జి ఎంపీడీవో శంకర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నిమ్మ రమేష్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భక్తుల వీరప్ప అధికారులు నాయకులు ఎం ఏ సలీం భాస్కర్ చింత రవి షేక్ మజార్ అంజయ్య పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## చౌల్ల రామారం మోత్కూరు లో భారీ వర్షం గాలి భీభత్సం తో నేల కూలిన చెట్లు విరిగిన విద్యుత్తు స్తంభాలు





**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి ఆగస్టు 31:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డ గూడూరు మండల పరిధిలోని చౌల్ల రామారం గ్రామంలో శనివారం కురిసిన వర్షానికి రెండు చోట్ల చెట్లు కూలి విద్యుత్ తీగలపై పడడంతో ఐదు స్తంభాలు నేలకొరిగాయి అదే విధంగా మోత్కూరు రోడ్డుకు రెండు చెట్లు విరిగి రోడ్డుపై పడడంతో గ్రామస్థులు అధికారుల కు ఫోన్ చేయడంతో అధికారులు స్పందించి గ్రామ యువకులు గ్రామస్థుల సహాయంతో రోడ్డు మీద విరిగిపడి ఉన్న చెట్లను తొలగించారు.

## వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి మేయర్ అమర్ సింగ్



**వాటర్ లాగింగ్ పాయింట్ల పట్ల జాగ్రత్త గా ఉండాలి.**

**నీరు నిల్వ ఉండకుండా వేగంగా చర్యలు తీసుకోండి**

**మంచినీరు కలుషితం కాకుండా చూడండి**

**అధికారుల కు మేయర్ అమర్ సింగ్ సూచన**

**షణ్ముఖ వెలుగు మేడిపల్లి ప్రతినిధి ఆగస్టు 31:** ఎడ తెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్న నేపథ్యం లో నిరంతరం అప్ర మత్తంగా ఉండాలని అధికారులకు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ అమర్ సింగ్ సూచించారు. ఉదయం నుండి నిరంతరాయంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మున్సిపల్ కార్యాలయంలో అధికారులు మాన్సూన్ టీం సభ్యులతో అత్యవసరంగా సమావేశమై నగరంలో నీరు నిలిచే వాటర్ లాగింగ్ పాయింట్ల పై ప్రత్యేకం గా దృష్టి సారించాలని, వర్షపు నీరు నిల్వఉండకుండా వేగంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రజలు మ్యాన్ హెూళ్ల మూతలు తెరిస్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అధికారులు ఈ విషయంలో జాగ్రత్త గా ఉండాలని సూచించారు. మంచినీరు కలుషితం కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. వర్షాలు మరి కొన్ని రోజులు కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచించిన నేపథ్యంలో నగర ప్రజలు జాగ్రత్తగా ఉండాలని మేయర్ అమర్ సింగ్ కోరారు. అవసరమైతే తప్ప బయటకు రావొద్దని సూచించారు. విద్యుత్తు స్తంభాలను ముట్టుకోవద్దని, నీరు నిలిచిన ప్రాంతాల నుంచి రాక పోకలు సాగించవద్దని కోరారు. మున్సిపల్ కార్యాలయంలో ఎమర్జెన్సీ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని (నెంబర్ 91549 99303) 24%శ%7 పనిచేస్తుందని వర్షాలతో ఎవరైనా ఇబ్బంది పడుతున్నవారు సంప్రదించాలని కోరారు ఈ అత్యవసర సమావేశంలో మున్సిపల్ కమిషనర్ త్రిలేశ్వర్ రావు డీఈ సాయినాథ్ మేనేజర్ సుదర్శన్ ఆర్వో శ్రీనివాస్ రెడ్డి మాన్సూన్ సభ్యులు పాల్గొన్నారు.

## క్రాంతి కాలనీ సమస్యలపై వజ్రేష్ యాదవ్ కు వినతిపత్రం

**రోడ్లు,పార్కులు అభివృద్ధి చేయాలని కాలనీవాసుల విజ్ఞప్తి**



**మేడిపల్లి" పద్మక్రాంతి:** బోడుప్పల్ మున్సిపల్ కార్పోరేషన్ ఒకటో డివిజన్ పరిధిలోని చెంగిచెర్ల విలేజ్, క్రాంతి కాలనీ వాసులు బోడుప్పల్ మేయర్ అజయ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ ని మర్యాద పూర్వకంగా కలిసి క్రాంతి కాలనీలో రోడ్లు వేయాలని,పార్కులు అభివృద్ధి చేయాలని,కోరడం జరిగింది..

స్కూల్ విద్యార్థులు బడికి వెళ్లాలంటే స్కూల్ బస్సులు రోడ్ నెంబర్ 4 కి రోడ్ నెంబర్ 1 కి రావాలంటే ఇబ్బంది తీవ్ర పడుతున్నారు.పార్కులో పిల్లలు ఆడుకోవడానికి ఆట వస్తువులు సమకూర్చలని కోరడం జరిగింది.. దానికి మేయర్ అజయ్ యాదవ్ సానుకూలంగా స్పందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఈశ్వరాచారి,రంజిత్ గౌడ్,చంద్రశేఖర్,వెంకటేశ్, స్వామి, సంజీవరెడ్డి, జనార్ధన్ రెడ్డి,రాకేష్,సంతోష్, ఎస్ కే కే వెంకటన్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ కు ఎల్ఓసి మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు**

**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి ఆగస్టు 31:** కోరుట్ల నియోజకవర్గం మల్లాపూర్ మండలంలోని చిట్టాపూర్ గ్రామానికి చెందిన కే నారాయణ అనారోగ్య సమస్య కారణంగా అత్యవసర చికిత్స అవసరమని తెలుసుకున్న కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు ఇట్టి విషయాన్ని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు తెలుపగా తక్షణమే స్పందించి నిమ్స్ ఆస్పత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేక చికిత్స అందించాల్సిందిగా కోరుతూ ప్రభుత్వం నుండి తక్షణ ఆర్థిక సహాయం నిమిత్తం వైద్య ఖర్చుల కింద రెండు లక్షల యాభై వేల రూపాయల ఎల్ఓసిని కే నారాయణ కుటుంబానికి అందజేశారు . అత్యవసర ఆరోగ్య చికిత్స నిమిత్తం ఎల్ఓసి మంజూరుకు కృషి చేసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు కె నారాయణ కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సేవా సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ గా భూపాలపల్లి జిల్లా వాసి విజయ్ కుమార్



**షణ్ముఖ వెలుగు మహాదేవ్ పూర్ ప్రతినిధి ఆగస్టు 31:** తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా భూపాల్ పల్లి జిల్లా వాసులు పాములరాజు విజయకుమార్ ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు ఈ సందర్భంగా నియామాక పత్రం అందిస్తూ సన్మానించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవులపల్లి రంగారావు కోశాధికారి ఆర్ కే దేశ్ ముఖ్ కోశాధికారి మంత్రి సునీల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి అక్కిరాజు దుర్గా ప్రసాద్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కృష్ణదాసు గోపాలరావు రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి దేవరపల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన పెద్దలందరికీ విజయ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు సంఘం అభివృద్ధికి తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు.

## కడారి రమేష్ ను పరామర్శించిన మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి




**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి ఆగస్టు 31:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కడారి రమేష్ తండ్రి కడారి పెద్ద మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం రోజున స్వగ్రామం మంగమ్మ గూడెం లో జరిగిన దశదినకర్మ కార్యక్రమానికి మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి హాజరై మృతుడి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పాశం సత్యనారాయణ మాజీ సర్పంచ్ నారగోని అంజయ్య గౌడ్ సీనియర్ నాయకులు వల్లంబట్ల రవీందర్ రావు బొమ్మగాని లక్ష్మయ్య బండి నరసింహస్వామి గూడెపు నాగరాజు మారి శెట్టి మల్లేష్ కన్నె బోయిన లింగస్వామి వీరయ్య కుటుంబ సభ్యులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రావణ మాస చివరి శనివారం ప్రత్యేక పూజల్లో పాల్గొన్న అల్లాడి మహేష్ దంపతులు



**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో అల్లాడి రాము హైదరాబాద్ ఆగష్టు 31:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని శ్రీ అన్నపూర్ణ సహిత నగరేశ్వర స్వామి దేవాలయంలో శ్రావణ మాసం చివరి శనివారం సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక రుద్రాభిషేకం అన్నపూజ మరియు లక్ష పుష్పార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో అల్లాడి చందన మహేష్ దంపతులు తదితరులు పాల్గొన్నారు

